# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్

## ❑ పాల్వంచలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పాల్వంచ జులై 26 నవభూమి ప్రతినిది:** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పాల్వంచ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ,





తక్షణమే సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోందని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి లని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కార్పోరేట్‌కు ధీటుగా ఇల్లెందు ప్రైవేటు స్కూల్స్‌లో నాణ్యమైన విద్య

## ❑ ఘనంగా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం




**ఇల్లెందు జులై 26 నవభూమి ప్రతినిధి:** ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలనే కోరిక ఉన్న పేద తల్లి తండ్రులకు అందుబాటు ఫీజులతో, నగరాల్లోని కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఇల్లెందు డివిజన్ లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ఆ సంఘం నాయకులు తెలిపారు. ట్రస్మా అనుబంధ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇల్లెందు డివిజన్ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు జవహర్ హైస్కూల్ వెంకటస్వామి అధ్యక్షతన ఘనంగా జరిగింది. శుక్రవారం రాత్రి స్థానిక 14 నెంబర్ బస్తీ లోని మార్గదర్శిని హైస్కూల్ లో జరిగిన సమావేశంలో అనేక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కార్పోరేట్ విద్యా సంస్థల వ్యాపార ప్రకటనల ముందు తమ లాంటి బడ్జెట్ పాఠశాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం, పౌర సమాజం కార్పోరేట్ విద్యా సంస్థలతో బడ్జెట్ పాఠశాలలను పోల్చి చూడవద్దని కోరారు. తాము జీవనోపాధి పొందుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ సంపూర్ణ అక్షరాస్యత కోసం తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు మిగతా... 7



నవభూమి
జిల్లా అనుబంధం
27 జులై,2025 ఆదివారం పేజీలు:7
www.epaper.navabhoomi.in

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

## ❑ ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం జులై 26 నవభూమి ప్రతినిధి:** సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకులు, ఎటిఎం ల వద్ద సీసి కెమెరాలతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీలు, కమ్యూనిటీలలోకి ప్రవేశించే డెలివరీ బాయ్స్ యొక్క వివరాలను నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారిని అనుమతించాలని తెలిపారు. ఇంటి యజమానులు తమ ఇండ్లలో అద్దెకు నివసించే వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించుకొని తమ వద్ద పెట్టుకోవాలని తెలిపారు. దూర ప్రయాణాలు చేసేటప్పుడు ఇండ్లలో విలువైన వస్తువులను ఉంచకూడదని, అదే విధంగా ఇరుగు పొరుగు వారికి, స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు, రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు




వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు, వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# నేడు జిల్లాకు నలుగురు మంత్రుల రాక

## ❑ ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, వాకిటి శ్రీహరి

**కొత్తగూడెం జులై 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయం,



చేనేత సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రానున్నారు. ఉమ్మడి జిల్లా సమీక్ష నిర్వహిస్తారు. ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సమీక్ష జరుగుతుంది.

# ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు

## మండల వ్యవసాయ అధికారి సీతారాం రెడ్డి





**తిరుమలాయపాలెం నవభూమి జూలై 26-** తిరుమలయపాలెం మండలంలో ఏ షాపులో నుండైనా ఎరువులు పక్కదారి పట్టించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారామరెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని పిండిప్రోలు జల్లెపల్లి సొసైటీ కార్యాలయాల్లో ఎరువుల ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాకు గ్రౌండ్ లెవెల్స్ సక్రమంగానే ఉన్నాయని ఆయన నిర్ధారించారు సొసైటీలలో రైతులకు యూరియా కొరతలేదని తెలిపారు ఏ రైతు కూడా అధైర్య పడవద్దని సూచించారు మండలంలో ప్రతి షాపులో ప్రతిరోజు తనిఖీలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు యూరియా మధ్య దళారులకు అమ్ముతున్నట్లు వచ్చిన వార్తల్లో ఎటువంటి నిజం లేదని ఆయన తెలిపారు ప్రతి షాపులో ప్రతి రైతుకు పాస్బుక్ ఆధారంగా యూరియాను అందజేస్తున్నారని తన తనిఖీలు తాను గుర్తించినట్లు వివరించారు రైతులు కూడా దశలవారీగా యూరియాను అవసరాన్ని బట్టి కొనుగోలు చేసుకోవాలని సూచించారు

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 26-** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం కోదాడ క్రాస్ రోడ్డు వద్దగల కళాశాలలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు కళాశాల ఆవరణంలో గుంతలు తీసి పర్యావరణాన్ని కాపాడాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కల పెంపకాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినుల నుద్దేశించి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని నాటాలి ప్రతి చోటనే పిలుపునిచ్చారు పచ్చని చెట్ల ద్వారా ఆక్సిజన్ ప్రాణవాయువు అందిస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**కారేపల్లి, నవభూమి , జూలై 26:** కారేపల్లి మండలంలో కోమట్లగూడెం హైస్కూల్ లో శనివారం మధ్యాహ్న భోజనంను ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ తనిఖీచేశారు. మధ్యాహ్న భోజన మెనూ, బియ్యం, కూరగాయలను ఎంపీడీవో పరిశీలించారు. నాణ్యతపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల ఎదుర్కోంటున్న సమస్య లపై చర్చించారు. పాఠశాలలోనే భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, హెచ్ఎం శారద, శ్రీనివాస్, సీఆర్పీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

- అవసరమైతే తప్ప ఎవరు కూడా బయటకు రావద్దు
- నీటిలో మునిగిన వంతెనలు కట్టడాలు దాటవద్దు
- వీధుల వెంబడి ఇండ్ల పక్కన ఉన్నటువంటి కరెంటు స్తంభాలను ఎట్టి పరిస్థితిలో కూడా ముట్టుకోవద్దు
- మండల ప్రజానీకానికి తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ వినతి



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 26-** తిరుమలాయపాలెం మండల ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ విజ్ఞప్తి రాష్ట్రంలో ఏర్పడిన వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున మండలంలోని ప్రజలు అవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని కోరినారు. వర్షాభాగం ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు జోరుగా వ్యవసాయ పనులు నడుస్తున్నందున వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటర్లు కు కరెంటు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు వహించాలని. గ్రామాలలోని కరెంటు స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వర్షపు నీరు ప్రవహిస్తున్న కాలువలపై మోరీల పై నుండి దాటరాదని, పాడుబడిన పాత భవనాలు, ఇండ్ల పక్కన నిలబడరాదని తెలిపినారు, గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలు మరో వారం రోజులు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రజలు గత సంవత్సరం ఆకేరు వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకొని ఆకేరు సరిహద్దు గ్రామాలు రావి చెట్టు తండా హైదర్ సాయిపేట రాకాసి తండా సంబంధించిన ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, గత వారం రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. ఆరోగ్య రీత్యా కూడా ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు

# పేద మున్నూరు కాపు కుటుంబానికి చేయూత



**పాల్వంచ జులై 26 నవభూమి ప్రతినిధి:** కష్టాల్లో ఉన్న ఒక పేద మున్నూరుకాపు కుటుంబానికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకోవటమే కాకుండా ఇలాంటి వారెందరికో మనోధైర్యాన్ని కల్పించారు. వివరాల్లోకి వెళితే పాల్వంచ పట్టణ పరిధిలోని పాలకోయ తండా నివాసి మున్నూరు కాపు కులస్థుడైన కోల అంజన్ రావు కుమారుడు కోలా సాయి చరణ్ (18 ) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నదనే విషయాన్ని సంఘ సభ్యులు తోట రామకృష్ణ తెలంగాణ మున్నూరుకాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కాంపెల్లి కనకేష్ పటేల్ తమ మున్నూరు కాపు సంఘం వాట్సాప్ గ్రూప్ లో ఇట్టి విషయాన్ని తెలియపరచారు. గ్రూపు సభ్యులు 64 మంది స్పందించి తమ వంతుగా 72, 816 రూపాయలు విరాళాలు ప్రకటించారు. ఇట్టి డబ్బులను శనివారం సంఘ సభ్యులు అంజన్ రావు కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అంజన్ రావు కుటుంబానికి సహాయం చేసినట్లుగానే గతంలో జగన్నాథపురం గ్రామానికి చెందిన శ్రావణపు పెద్దులు కుటుంబానికి 46, 203 రూపాయలు, సోములగూడెం గ్రామానికి చెందిన పెద్దనీటి అనసూర్య కుటుంబానికి 69,000 వేల రూపాయలు తమ సంఘ సభ్యుల ద్వారా విరాళాలు సేకరించి అందించడం జరిగిందన్నారు. మున్నూరు కాపు కులస్తులకు ఏమైనా సహాయం అవసరమైతే తెలియపరచగానే సంఘం లోని సభ్యులు స్పందించిన తీరు అద్భుతమని, విరాళాలు అందించిన మున్నూరు కాపు సోదర, సోదరీమణులకు అయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆకుల ఆనంద్, చింతా నాగరాజు, మద్దుల వీర మోహన్ రావు, తోట రామకృష్ణ, బాలినేని సత్యనారాయణ, పూజల ప్రసాద్, అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆ రోడ్డు డివైడర్‌తో ప్రమాదాలు - ప్రాణాలకు ముప్పు





**బూర్గంపాడు జులై 26 నవభూమి:** బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర రోడ్ డివైడర్ పలు ప్రమాదాలకు కారణమవుతూ అమాయక వాహనదారుల ప్రాణాలకు పెను ప్రమాదంగా మారుతుంది. డివైడర్ దగ్గర ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేనందున వాహనదారులు గుర్తించలేక నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. డివైడర్ ప్రవేశద్వారం దగ్గర విద్యుత్ పరికరాలతో వెలుగులు నింపాల్సిన అధికారులు, అమాయక వాహనదారుల పాలిట చీకట్లు నింపుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం నుంచి భద్రాచలం, మణుగూరు వెళ్లవలసిన వాహనదారులు నేషనల్ హైవే పై వేగంగా వచ్చే తరుణంలో ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేనటువంటి డివైడర్ కారణంగా పలు ప్రమాదాలకు గురవుతున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆ ప్రమాద డివైడర్ కు ప్రమాద హెచ్చరికలు తెలిపే బోర్డులను నిర్మించి ప్రమాదాల బారి నుండి వాహనదారులను కాపాడవలసిందిగా స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మరిన్ని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టాలు జరగవచ్చని రోడ్డు మార్గాలు కారాదు మరణాలుకు మార్గాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వాహనదారులు ఎన్నో మైళ్ళ దూరం ప్రయాణించి భద్రాచలం పుణ్యక్షేత్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మొరంపల్లి బంజరలో ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చేరటం చాలా బాధాకరంగా ఉందని వాపోతున్నారు. వారు చేరుకోవాల్సిన గమ్యానికి ప్రమాద రూపంలో అడ్డుపడుతున్న డివైడర్ కు మరమ్మత్తులు చేసి ప్రమాదాల నుండి వాహనదారులను కాపాడవలసిందిగా మొరంపల్లి బంజర స్థానికులు మరియు వాహనదారులు అధికారులను ఈ సందర్భంగా వేడుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**పాల్వంచ జులై 26 నవభూమి ప్రతినిది:** పట్టణ పరిధి లోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి సమీపంలో గల భద్రాచలం కు వెళ్లే ప్రధాన రహదారి పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబంధించి పోలీసుల, స్థానికుల కథనం మేరకు....కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన కూరపాటి రాజు (32) తన ద్విచక్ర వాహనం పై భద్రాచలం వైపు వెళుతున్న తరుణంలో అతని వాహన అదుపు తప్పి డివైడర్ ను బలంగా ఢీ కొంది. దీంతో రాజు తల కు బలమైన గాయాలు కావటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సరిగ్గా అదే సమయానికి జగన్నదాపురం నుండి పాల్వంచ కు వస్తున్న రూరల్ ఎస్ ఐ ప్రమాద దృశ్యాన్ని చూసి, రోడ్డు పై ఉన్న మృత దేహాన్ని కొంతమంది స్థానికుల తో స్వయం మోసి పక్కకు తరలించారు. అనంతరం మృతుడి బంధువులకు సమాచారం అందచేశారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎస్పి రోహిత్






**కొత్తగూడెం జులై 26 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం 2 పట్టణ పోలీస్ స్టేషన్ ను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో
# సీజనల్ వ్యాధులపై అత్యవసర సమావేశం





**తల్లాడ ,నవభూమి , జూలై 26:** తల్లాడ మండలంలో పి హెచ్ సి డాక్టర్ కె రత్న మనోహర్ ఆధ్వర్యంలో సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు అత్యవసర సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో ఎంపీడీవో సురేష్ బాబు మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సింధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అందరూ తమ హెడ్ క్వార్టర్ లో ఉంటూ సమయపాలన పాటించాలని ప్రతిరోజు గృహ సందర్శనం చేయాలని గుర్తించిన ప్రతి జ్వరం కేసులను డెంగ్యూ ఆర్ డి డి కిట్టుపరీక్ష నిర్వహించాలని, ఒకవేళ పాజిటివ్ వస్తే వెంటనే పి.హెచ్.సికి పంపాలని. జ్వరం కేసులు తగ్గేవరకు మూడు నుండి నాలుగు రోజులు వరకు ఆ పేషెంట్ ఫాలో అవుతూ ఆ వ్యాధి తగ్గేవరకి చూడాలని. అదేవిధంగా ప్రతి ఆశా కార్యకర్తకు 25 డెంగ్యూ ఆర్డిడి కిడ్స్ ఇవ్వడం జరిగింది. ప్రతి జరం కేసుకి ఆశ లెవల్ లోనే డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు డ్రై డే యాక్టివిటీస్ చేయాలని. గ్రామపంచాయతీ వారి తోటి సమన్వయం చేసుకోవాలని. ఏదైనా గ్రామంలో 4,5 రోజులు జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలని సూపర్వైజర్స్ క్షేత్రస్థాయిలో ప్రతిరోజు యాక్టివిటీస్ క్లోజ్ మానిటరింగ్ చేయాలని. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీరు తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలని. ఎంపీడీవో సురేష్ బాబు ,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామంలో నిత్యం పర్యటిస్తూ ఎటువంటి పారిశుద్ధ్య సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సింధు మాట్లాడుతూ మంచినీటి పైపుల్లో ఏ గ్రామాలలో ఎక్కడైనా లీకులు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. సమావేశంలో హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ ఝాన్సీ లక్ష్మి%మీనూరూ,నూచీవీం%, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శభాష్ డాక్టర్ రవి తేజస్వి

- ఇల్లెందులో అరుదైన ముక్కు ఆపరేషన్
- ఈఎన్టీ డాక్టర్ రవి తేజస్వికి అభినందనల వెల్లువ









**ఇల్లెందు జులై 26 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణం రైటర్ బస్తి ఏరియాకి చెందిన ఖ్యాతి అనే 18 ఏళ్ల మహిళ ముక్కులో ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్న పేషెంట్ కు ఇల్లెందులోని ఏరియా హాస్పిటల్ ఈఎన్టీ డాక్టర్ రవి తేజస్వి ఆధ్వర్యంలో సర్జరీ చేసి వంకర పోయిన ముక్కు దూలము సరి చేయడం, పెరిగిన కండలు తొలగించడం జరిగింది. ఈ సర్జరీ కోసం పేషంట్ యొక్క తల్లిదండ్రులు ఖమ్మంలో ఈఎన్టీ డాక్టర్ ని సంప్రదించగా వారు సర్జరీకి రూ.40 వేలు ఖర్చు అవుతుందని పరీక్షలు చేసి చెప్పారు. ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో జిల్లా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించిన చేయూతతో, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు సహాయ సహకారాలతో అత్యంత క్లిష్టతరమైన, ఖర్చుతో కూడిన ఈ ఎన్ టి సర్జరీలు ఇల్లందు గవర్నమెంట్ హాస్పటల్లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పద్ధతిలో ఆపరేషన్ చేసి శభాష్ అనిపించుకున్నారు. ఈ సర్జరీలో డాక్టర్ రవి తేజస్వి, నర్సింగ్ సూపరింటెండెంట్ ఫర్జానా, హెడ్ నర్స్ భారతి, నర్సింగ్ ఆఫీసర్ లలిత పాల్గొన్నారు. ప్రజలందరూ ఇది గమనించి ఇల్లెందు ఏరియా హాస్పిటల్ లో ఈఎన్టీ సేవలను వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ జి హర్షవర్ధన్ కోరారు

# ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు రాసుకొనే అవకాశం




**అన్నపురెడ్డిపల్లి జులై 26 నవభూమి:** మండలం లోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుండేది ఆనంద కుమార్ తెలిపారు. 14 సంవత్సరములు నిండిన ఎవరైనా, ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి ప్రవేశం పొందచ్చు,15 సంవత్సరాల నిండిన వారు ఇంటర్ చదువవచ్చునని తెలిపారు. గతంలో 10 లేదా ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా సబ్జెక్ట్స్ ను బదలాయించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. దీనికి సంబంధిచిన గోడ పత్రికలు, కరపత్రాలు, సమగ్ర సమాచార సంపుటి లను ఆవిష్కరించారు. వివరాలకు జి శంకర్ మహదేవన్ 8498884725 ఫోన్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునందరెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబూరావు, బాలు, సుశీల, పద్మ, మోతీలాల్, జయరాం, మీరాసాహెబ్, శ్రీనివాస్, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ గంగాధర్, సి సి ఓ రమణ, సి ఆర్ పి లు శిరీష, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# జమలాపురం పాఠశాల విద్యార్థులకు ఆర్వి కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ



**ఏర్రుపాలెం, నవభూమి, జులై 26:** మండల పరిధిలోని జమలాపురంఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు జమలాపురం గ్రామా నికి చెందిన హైదరాబాదు లోని ఆర్వి కన్సల్టెన్సీ ప్రోపరేటర్ తోట కృష్ణ శంకర్ వితరణతో నోటు పుస్తకాలను వితరణ చేశారు.ప్రధానో పాధ్యాయురాలు నాగు లంచ జ్యోతి శ్రీ,కృష్ణ శంకర్ తండ్రి తోట సాంబశివరావుల ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆరో తరగతినుండి పదోతరగతివరకు పాఠశాలలో నూతనంగా జరిగిన విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి10 నోటు పుస్తకములను అందించారు. నోటు పుస్తకములు వితరణ చేసిన కృష్ణశంకర్ ను ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వత్సల దేవి, బాలకృష్ణ లక్ష్మి, సాంబశివరావు, లాజర్, విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులు సమగ్ర పోషణ విధానాలు పాటించాలి



**గార్ల, నవభూమి, జులై 26:** వరి పంట సాగు చేస్తున్న రైతులు సరైన యాజమాన్య పద్ధతులు, సమగ్ర పోషణ విధానాలు అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చునని గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు రైతులకు సూచించారు. మండలం పరిధిలోని శేరిపురం గ్రామంలో రైతులు వేస్తున్న నాటు పనులను శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాట్లు వేసే ముందు ఎకరానికి 20 కిలోల ముడి జింక్ సల్ఫేట్ మందును దమ్ములో కాంప్లెక్స్ ఎరువులతో కలుపకుండా విడిగా వేయాలని సూచించారు. రసాయన ఎరువులు మితంగా వాడాలని, మోతాదు మించి అధికం వాడటం వల్ల చీడపీడల ఉధృతి అధికమవుతుందని ఆయన అన్నారు. సాగుదారులంతా విధిగా వ్యవసాయ శాఖాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ అశోక్‌ను అభినందించిన, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం జులై 26 నవభూమి ప్రతినిధి:** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ కు డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను ఎస్పీ కార్యాలయంలో శనివారం ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మండలంలో ఎస్ఎస్‌జి స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటన





**టేకులపల్లి జూలై 26 నవభూమి ప్రతినిధి:** ఎస్ ఎస్ జి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 సర్వేలో భాగంగా శనివారం టేకులపల్లి మండలంలోని బేతంపూడి గ్రామపంచాయతీని స్టేట్ కో ఆర్డినేటర్ జి సురేశ్, సర్వే టీం సభ్యుడు, రవీచంద్ర సందర్శించారు. ఈ సంఘర్షణలో వారు అబ్జర్వేషన్ చేసిన అంశాలు డంపింగ్ షెడ్ పని చేస్తుందా లేదా, కంపోస్టు ఎరువు తయారు చేస్తున్నారా లేదా, గ్రామంలో పొడి చెత్త తడి చెత్త వేరు చేస్తున్నారా లేదా, వేసిన ఎలా డిస్పోస్ చేస్తున్నారు తదితర అంశాలను పరిశీలించారు. గ్రామంలో స్కూల్స్, అంగన్వాడి సెంటర్స్, గ్రామపంచాయతీ ఆఫీస్, హాస్పిటల్, రిలీజియన్ స్థలాలను పరిశీలించి, అక్కడ మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతలు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపైన వారితో మాట్లాడి, వారి దగ్గర నుంచి అంశాలను తెలుసుకోవడం జరిగింది. అలాగే గ్రామంలోని 16 ఇండ్లను సందర్శించి, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వినియోగం, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపైన వారితో అడిగి తెలుసుకొని సర్వే వారికి ఇచ్చిన అంశాలను మొబైల్ యాప్ లో వివరాలను నమోదుచేయడం జరిగింది. అలాగే గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న రికార్డుల మెయింటెనెన్స్ తర్వాత ప్రజలకు అవగాహన కోసం వేసే వాల్ పోస్టర్స్ గాని, పెయింటింగ్స్ అవన్నీ మొబైల్ యాప్ లో రికార్డ్ చేయడం జరిగింది. సర్వే టీం వారు బేతంపూడి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో అన్ని అంశాలు మంచిగా ఉన్నాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, ఎంపీఓ గాంధీ, డిఆర్డిఏ ఎస్బియం కన్సల్టెంట్ రేవతి, ఏపీవో కాళంగి శ్రీనివాస్, సెక్రటరీ, ఏపీఎం రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రం, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఖమ్మం ఎంపి, వైరా ఎమ్మెల్యేను కలిసిన టిఆర్వికెఎస్ నాయకులు

- పలు సమస్యల పరిష్కారానికి హామీ
- టిఆర్వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్





**పాల్వంచ జులై 26 నవభూమి ప్రతినిది:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన దిశ సమావేశంలో పాల్గొనటానికి విచ్చేసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామి రెడ్డిని, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ ని టిఆర్వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్, తమ యూనియన్ బాద్యుల ఆధ్వర్యములో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీపీఎస్ లో రెండు 800 మెగావాట్ల థర్మల్ కేంద్రాల నెలకొల్పాలని, ఇఎస్ఐ హాస్పిటల్ ఆవశ్యకత, పాస్ పోర్ట్ కార్యాలయం యేర్పాటు తో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజన్స్ సమస్యల పరిష్కరం కొరకు ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భముగా ఎం పీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాల్వంచ లో నూతన థర్మల్ విద్యుత్ కేంద్రాలు స్థాపించటానికి సుముఖంగా ఉన్నదని, త్వరలో నిర్ణయాలు వెల్లడిస్తారని మీ సంఘం తరపున తెలియచేసిన మిగతా విషయాలను పరిశీలన చేసి అమలు జరుగుటకు తగు కృషి చేస్తామన్నారు. భట్టి విక్రమార్క తో సమావేశం ఏర్పాటు చేపిస్తామని హామీ ఇఛ్ఛినారు. ఈ కార్యక్రమం లో కేటీపీఎస్ 7 వ దశ రీజనల్ అధ్యక్ష కార్యదర్శులు దెంచనాల రాంబాబు, ముత్యాల రాంబాబు, కోశాధికారి అచ్చ కోటిలింగం, కేటీపీస్ 5%ఽ%6 దశల రీజనల్ కార్యదర్శి ఎండీ సుభాని, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రెటరీ సందుపట్ల శ్రీనివాస రెడ్డి, జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వర రావు, అసిస్టెంట్ సెక్రెటరీ తుర్లకుంట్ల సత్యం, కేటీపీఎస్ 5%ఽ%6 దశల రీజనల్ నాయకులు ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పీవీకే 5గని ఏజెంట్‌గా విధుల్లోకి చేరిన

# రామ్ బరోస్ మహతోని ఘనంగా సన్మానించిన ఐఎన్‌టీయుసి నాయకులు



**రుద్రంపూర్ జులై 26 నవభూమి:** పీవీకే 5 గనిలో కొత్తగా విధులలో చేరిన ఏజెంట్ రామ్ బరోస్ మహాతో ని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ఆఫీస్ లో ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏజెంట్ ని కలసి పూల బొకే, శాలువాతో ఐ ఎన్ టీ యు సి నాయకులు సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మైన్ కోసం చర్చిస్తూ 72 సంవత్సరాల నుండి నడుస్తున్న అతి పురాతనమైన మైన్ లో యువ కార్మికులతో పాటు అనుభవం గల సీనియర్ కార్మికులు సేఫ్టీ తో పాటు ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ నీ పెంచడంలో దోహద పడతారని ఏజెంట్ కి తెలపడం జరిగినది. అదేవిదంగా మేనేజ్మెంట్ సైడ్ నుండి అండర్ గ్రౌండ్ లో వున్న పని ప్రదేశాలలో సేఫ్టీ, వెంటిలేషన్, మంచినీటి సౌకర్యాలతో పాటు పనికి అవసరమైన పని ముట్లను కార్మికులకు అందుబాటులో ఉంచాలని, అదేవిదంగా గతంలో పనిచేసిన ఏజెంట్లు గని జీవిత కాలాన్ని పెంచడంలో కృషి చేసారని మీరుకూడా అదేవిదంగా కృషి చేయాలని ఏజెంట్ ను కోరడం జరిగినది. ఐ ఎన్ టీ యు సి యూనియన్ నుండి అన్నివిషయాలలో సహాయ సహకారాలు అందిస్తామని ఏజెంట్ కు తెలడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పిట్ సెక్రటరీ చిలక రాజయ్యా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబెర్స్ సకినాల సమ్మయ్యా, మల్లారపు కొమరయ్యా, వర్కమెన్ ఇన్స్పెక్టర్ జి నవీన్, సేఫ్టీ కమిటీ మెంబెర్ సాయిప్రసాద్ ఓ ఎం, మైన్స్ కమిటీ మెంబెర్ ఘన్ శ్యామ్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లలా సాంబమూర్తి, ఐఎన్‌టీయుసి నాయకులు షబ్బీర్, రంగినేని వెంకటేశ్వర్లు, రామారావు, రామస్వామి, రఘు, వీరాస్వామి, సోమయ్యా, రమేష్, పవన్, రహీం, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

- ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయాలి
- వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి
- ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి






**కొత్తగూడెం జులై 26 నవభూమి ప్రతినిధి:** ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు అయినటువంటి మలేరియా,డెంగ్యూ, అతి సార ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం పై అధికారులు సరైన నివేదికలు ఇవ్వకుండా పనులు జాప్యం చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు తగిన సమాచారం అందించాలని దాని ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రెడ్డి పనులు పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ పెట్టాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన తొలగించి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీలో వృద్ధులు వేలిముద్రలు పడకుండా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్క రేషన్ షాప్ నందు కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా రేషన్ షాపులను పెంచాలని దాని ద్వారా నిరుద్యోగులకు అవకాశం దొరుకుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిధులు మంజూరు చేయడంలో క్షేత్రస్థాయిలో ఆధార్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వలన కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఉపాధి హామీ పథకం, ఇంజనీరింగ్ తదితర శాఖల ద్వారా చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించారు. పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ నూతన పద్ధతి ద్వారా మట్టి ఇటుకలతో ప్రహరీ గోడలు నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆర్టికల్ 279 ద్వారా భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, రోడ్లు మంజూరు వంటి ప్రతిపాదనను అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, రామదాస్ నాయక్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిచేలా చర్యలు తీసుకోవాలి

- అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సౌరబ్ శర్మ ఆదేశాలు జారీ











**పాల్వంచ జులై 26 నవభూమి ప్రతినిది:** మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు లేక మూతపడిన జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను తిరిగి తెరిచేందుకు విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని ) సౌరబ్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. శనివారం పాల్వంచ మండలం లోని నారాయణరావుపేట, భోజ్య తండాల లోని ఎంపీపీఎస్ లను అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల గ్రామాల్లో తక్షణమే ఇంటింటికి సర్వే చేపట్టి, పూర్తి డేటాతో రెండు రోజుల్లో నివేదికను తనకు స్వయంగా సమర్పించాల్సిందిగా ఎంఈఓ శ్రీరామ్మూర్తి ని ఆదేశించారు.సర్వే ద్వారా బడి ఈడు పిల్లలను గుర్తించి, ఆ పిల్లలను ఈ పాఠశాలలలో చేర్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. అన్ని వసతులతో కూడిన భవనాలు ఉన్నా కూడా ఎందుకు విద్యార్థులను పాఠశాలకు పంపించడం లేదని గ్రామస్థులను ప్రశ్నించారు. ఈ పాఠశాలలు మూతపడటానికి గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఈ రెండు చోట్ల పాఠశాలను పునః ప్రారంభం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖకు సూచించారు. బోజ్యా తండను సందర్శించినప్పుడు పాఠశాల లోని తరగతి గదులలో గ్రామానికి చెందిన కొందరు పాఠశాల గదులను స్వాధీనం చేసుకొని డిజె సౌండ్ సిస్టం, శుభకార్యాలకు సంబంధించిన డెకరేషన్ సామాన్లను భద్రపరిచారు. వాటిని చూసిన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రూరల్ ఎస్ఐ కు ఫోన్ చేసి పాఠశాలకు రప్పించి గదిలో ఉన్న సామాన్లు అన్నిటిని స్వాధీనం చేసుకొని, తక్షణమే సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై కి ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల ఆవరణ మొత్తాన్ని ప్రైవేటు వ్యక్తులు తమ స్వంత పనులకు వినియోగించుకోవడం చట్టరిత్యా నేరమని, వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో భాగంగా %వీూూ%. నాగారం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించి, తరగతిలోని విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలు జవాబులు చెబుతూ చక్కగా స్పందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగారంను కూడా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. డిజిటల్ తరగతులకు సంబంధించి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ టీవీ లను, సాఫ్ట్వేర్ ను సరైన రీతిలో పిల్లలు వినియోగించుకునే విధంగా, వాటిని సద్వినియోగ పరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో స్టాక్ రిజిస్టర్, సానిటరీ మెటీరియల్ రిజిస్టర్ ఇతర పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు అందుబాటులో లేకపోవడం, పాఠశాల సామాగ్రి అస్తవ్యస్తంగా ఉండడం పట్ల ప్రధానోపాధ్యాయుడి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పాఠశాలలలో, పాఠశాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు ప్రధానోపాధ్యాయుల వద్ద అందుబాటులో ఉండాలని, రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్. కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం స్మశాన వాటికల కోసం కృషి చేస్తున్నాం

## రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం జూలై 26 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కొత్తగూడెం మూర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్ (స్మశాన వాటిక) కు సిసి రోడ్లకు సంబంధించి రూ. 20 లక్షలు నిధులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చొరవతో మంజూరు. అయ్యాయాన్ని అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఖురేషి తెలిపారు. ఈ స్మశాన వాటిక గత 50 - 60 సంవత్సరాల నుంచి వాడకంలో ఉందని పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఖానానికి భూమి సరిపోవట్లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమిని దాంతోపాటు చుంచుపల్లి మండలంలో ఉన్న సుమారు ఎకరం 10 గుంటల భూమిని అతి త్వరలో ముస్లిం సోదరులకు ఇప్పించడానికి సానుకూలంగా స్పందించారని గత నెల నుండి మండల సర్వేయర్లు తమ ట్రైనింగ్ లో ఉన్న కారణంగా కొంత ఆలస్యం జరిగిందని త్వరలో పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమి అక్రమణకు గురైందని వారికి తొలగించి ముస్లింల స్మశాన వాటిక కొరకు ఉర్దూ ఘర్ కమిటీ కృషి చేస్తుందని ఒక ప్రకటనల్లో నయీం ఖురేషి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాదిరి, బాబు జానీ ఖాన్, ఉర్దూగర్ సెక్రటరీ మొహమ్మద్ షరీఫ్, జావీద్ సాటే, జుబేర్ సాబ్, ఖమర్ భాయ్, ఎండి హమీద్, యకూబ్, ఉర్దూ ఘర్ మేనేజర్ బాబర్, జమాల్, షైక్ షమ్మీద్దీన్, షైక్ హుస్సేన్, ఎండీ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం, నవభూమి,జులై 12:** జమలా పురం గ్రామంలోని శ్రీవెంకటేశ్వరఅన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చినభక్తులకు సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిశనివారందాతల సహకారంతో అన్నదానంనిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.అన్నదానం చేయదలచిన భక్తులు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థలదాత,గౌరవ అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి,సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఈశ్వర చంద్ర విద్యాసాగర్,ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,కాకు మాను లీలాకృష్ణ,చొప్పవరపు శ్రీనివాస రావు,సేవాసమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిజం సమాజానికి దిక్సూచిలా ఉండాలే కాని బ్లాక్ మెయిల్ చేసే విధంగా కాదు

## ■ యారో ఎంటర్ప్రైజెస్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి హరిబాబు

**పాల్వంచ జులై 26 నవభూమి ప్రతినిధి:** సమాజానికి దిక్సూచి లా జర్నలిజం ఉండాలే కాని బ్లాక్ మెయిల్ చేసే విదంగా కాదని పట్టణ పరిధి లోని యారో ఎంటర్ప్రైజెస్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి హరిబాబు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని, సమాజానికి దిక్సూచి లాంటిదని, దాని ఔన్నత్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని అన్నారు. కొంతమంది జర్నలిస్టులు సమాజానికి దిశా నిర్దేశం చేస్తూ, సమాజానికి ఉపయోగ పడుతుంటే మరి కొంతమంది జర్నలిస్టులు జర్నలిజం ముసుగులో అక్రమాలకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ మధ్య కాలంలో నిరుద్యోగ యువతకు తన వంతుగా సహయ, సహకారాలు అందించాలనే బాధ్యతగా గుర్తించి ఏజెన్సీ ద్వారా యువకులకు ఉపాధి కల్పిస్తుంటే, గిట్టని వారు, మీడియా ముసుగు ధరించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. డబ్బులు ఇవ్వకపోతే




వ్యతిరేక కథనాలు రాయడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పాల్వంచకు చెందిన ఓ విలేఖరి (నవభూమి కాదు) లక్ష రూపాయల యాడ్ ఇవ్వకపోతే వ్యతిరేక కథనాలు రాస్తానని బెదిరించి, తనపై అసత్య ప్రచారాలు చేస్తూ, తన మనోభావాలను దెబ్బతీసే విధంగా, తన పరువుకు భంగం కలిగించే విధంగా, అవాస్తవాలతో కూడిన వరుస కథనాలు రాయడం జరిగిందన్నారు. దీనిపై మనోవేదనతో, తనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని సదుద్దేశంతో జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశామని, వారి ఆదేశాల మేరకు సాక్షాదారాలను పరిశీలించిన పోలీసులు బెదిరింపులకు పాల్పడిన సదరు జర్నలిస్ట్ పై కేసు నమోదు చేశారని తెలిపారు.

ఈ సందర్బంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఈ కోవకు చెందిన జర్నలిస్టులపై కఠిన వైఖరి అవలంబించాలని, మీడియా రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇటువంటి చర్యలను ఖండించాలని కోరారు.

# త్రివేణిలో కార్గిల్ విజయ్ దివాస్





**ఖమ్మం నవభూమి జూలై 26:** 1999 సంవత్సరం జూలై 26వ తేదీన భారత సైన్యం సాధించిన అద్భుత విజయం. కార్గిల్ పర్వత ప్రాంతాల్లో పాకిస్తాన్ సైనికులు భారత సైన్యంపై జరిపిన దాడికి దీటైన జవాబు కార్గిల్ యుద్ధం ఈ యుద్ధంలో అమరులైన భారత జవాన్లను స్మరిస్తూ భారతదేశ విజయానికి వారు అర్పించిన త్యాగాలకు నివాళులర్పిస్తూ ప్రతి సంవత్సరం మనం జూలై 26వ తేదీ ని కార్గిల్ విజయ్ దివసుగా జరుపుకుంటాం. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలు, సైనికుల వేషధారణలో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అమరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు దేశభక్తి ఎదురైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాకిస్తాన్ లాంటి దాయాది దేశాలు కవింపు చర్య కారణంగా భారతదేశం యుద్ధం చేస్తుందే తప్ప భారత్ ఎవరిపైనా దాడికి పాల్పడదని శాంతియుతంగా భారతిని కవ్విస్తే భారీ మూల్యం తప్పదని మన సైన్యాలు రుజువు చేశాయని పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ యుద్ధాంతరం పాకిస్తాన్ ఏకాకి దేశంగా ప్రపంచం ముందు నిలబడిందని అంతేకాకుండా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించే ఒక వికృత రాజ్యాంగ ప్రపంచానికి తేటతెల్లం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని భారత అమరవీరులకు నివాళులు అర్పించారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో కార్గిల్ విజయ్ దివాస్

**ఖమ్మం నవభూమి జులై 26:** స్థానిక శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్ లో భారత సైనికులు సాధించిన విజయాలలో అత్యంత చారిత్రాత్మకమైన కార్గిల్ విజయాన్ని పురస్కరించుకొని కార్గిల్ విజయ్ దివాస్‌ను మరియు త్యాగానికి చిహ్నమైన కాషాయ రంగు ప్రాధాన్యత తెలియజేస్తూ రెడ్డిష్ ఆరెంజ్ డే వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్కెరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని 1999 కార్గిల్ యుద్ధంలో అమరుల్కెన భరతమాత ముద్దుబిడ్డల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి మాట్లాడుతూ పాకిస్థాన్ సైన్యం భారతభూభాగంపై మే 1999లో చొరబడినప్పుడు కార్గిల్ యుద్ధం మొదల్కెందని ఆపరేషన్ విజయ్ పేరుతో రెండు నెలల పాటు యుద్ధం చేసి భారతభూభాగాన్ని తిరిగి పొంది శత్రుసైన్యాన్ని ఓడిరచి విజయాన్ని సాధించిన రోజు 1999 జుల్కె 26ను విజయ్ దివాస్‌ను జరుపుకుంటామని తెలియజేశారు. భారతసాయుధ దళాల పరాక్రమాన్ని గుర్తుచేసుకుంటూ విద్యార్థులు దేశభక్తి మరియు ఐక్యతలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల వలనే దేశం స్వాతంత్ర్యం పొందింది ఆరెంజ్ కలర్ త్యాగానికి చిహ్నమని తెలియజేస్తూ ఆరెంజ్ డే సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆరెంజ్ రంగులో ఉన్న అనేక వస్తువులను తీసుకురావటం సంతోషమంటూ ఆరెంజ్‌లో విటమిన్‌సి, పుష్కలంగా ఉంటుందని ఆరెంజ్ కలర్‌లో ఉండే క్యారెట్‌లో విటమిన్%-%ఎ



ఉంటుందంటూ ఆరెంజ్ రంగులో ఉన్న మరెన్నో పదార్థాలు అనేక పోషక విలువలు కలిగి ఉంటాయని తెలియజేస్తూ విద్యార్థులకు రంగుల పట్ల అవగాహన కలిగిస్తూనే యాక్టివిటి బేస్డ్ లెర్నింగ్‌కు కృషి చేస్తున్నామంటూ అందరికి శుభాభినందనలు తెలియజేశారు. స్కూల్ డ్కెరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఆరెంజ్ కలర్ డ్రస్‌లో విద్యార్థులు కాషాయరంగు దుస్తులలో ఉండి ఎంతో తపశ్శక్తి కలిగిన జ్ఞాన సంపన్నుల్కెన ఋషుల వలె స్వామి వివేకానంద అనుచరులుగా చూడముచ్చటగా ఎంతో చలాకీగా ఉన్నారంటూ ఆరెంజ్ రంగు ప్రాధాన్యతను తెలియజేస రెడ్డిష్ ఆరెంజ్ కలర్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గోన్నారు.

# యూరియా అక్రమ రవాణా అరికట్టాలి

- అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

**కొత్తగూడెం జులై 26 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సురేంద్ర మోహన్ శనివారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో భారీ వర్షాలు వరదలు, యూరియా నిల్వలు, సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు,రేషన్ కార్డులు మంజూరు తదితర అంశాలపై కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మోహన్ మాట్లాడుతూ...

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, గోదావరి వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.భారీ వర్షాలు వరదల పట్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.అత్యవసర సమయంలో ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు అందుబాటులో విధంగా చర్యలు చేపట్టాలన్నారు.డిజాస్టర్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు.

రాష్ట్రంలో యూరియా కు సంబంధించి రెండు లక్షల టన్నుల దిగుమతి తగ్గిందని దీని పై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తగినంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు గత సంవత్సరం కంటే అదనంగా కొనుగోలు చేశారని,దానికి కారణం యూరియా దొరకదు అనే భయంతో పాటుగా యూరియా నిల్వలపై ఉన్న తప్పుడు సమాచారం ద్వారానే అని ఆయన అన్నారు.జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్,రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా నిల్వలు దారి మళ్లించి కొన్ని పరిశ్రమలు చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నాయని అన్నారు. రైస్ మిల్లులు,యాడ్ బ్లూ,సోలార్ కనెక్షన్,లిక్కర్,పాడి తదితర పరిశ్రమలలో యూరియాను చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నారని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేటలో ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలు ఈ యూరియాను వినియోగిస్తున్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. వాటిపై తగిన పరిశీలన జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి మారుమూల గిరిజన ప్రాంతాల్లో




వర్షాకాలం సమయంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అవసరమైనన్ని మందుల నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని అత్యవసరమే సమయాల్లో తప్ప సాధారణ సెలవులు రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మందుల కొరత,సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ఏ ఒక్క ప్రాణహాని జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఆదేశించారు.

**కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ..**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలియజేశారు. గోదావరిలో ప్రస్తుతం 33 అడుగులు ఉందన్నారు.గోదావరి వరదలు ముందస్తు జాగ్రత్తలో భాగంగా జిల్లాలో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకటి భద్రాచలం రెండవది పాల్వంచలో అందుబాటులో ఉంచినట్టు ఆయన వివరించారు.కొత్తగూడెం చాతకొండ ఎస్ డి ఆర్ ఎఫ్ లో 100 మంది కానిస్టేబుల్ కు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై శిక్షణ పొందినట్లు తెలిపారు.వారు వివిధ ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించారన్నారు. ఆపద మిత్ర వాలంటీర్ల కోసం అగ్నిమాపక శాఖ సమన్వయంతో భద్రాచలం మరియు పాల్వంచలో మీటింగ్ నిర్వహిస్తామన్నారు. అత్యవసర సమయంలో అవసరానికి అనుగుణంగా ఏడు బోట్లు, మైకులు,రోప్,టార్చ్ లైట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.భద్రాచలం కరకట్ట పైన సైరన్ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో మూడు వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని,ఖమ్మం నుంచి యూరియా రావాల్సి ఉన్నదని వర్షం వలన ఆలస్యమైందని ఆయన తెలిపారు.జిల్లాలోని రైతులకు అందరికీ తెలియజేశామని వారి యొక్క ఫోన్ నెంబర్లు తీసుకుని యూరియా రాగానే అందిస్తామని తెలియజేశామని వివరించారు. జిల్లాలో నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.జిల్లాలోని అశ్వరావుపేటలో గుర్తించినటువంటి ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని,అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో



పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి యూరియా అక్రమ రవాణాను అడ్డుకుంటామని కలెక్టర్ తెలిపారు.

సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు చర్యల లో భాగంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఇటీవల ఇన్సులిన్ కొరత ఉన్నప్పటికీ ప్రస్తుతం అవి కూడా అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. వైద్య శాఖ సిబ్బందికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అత్యవసర సమయంలో తప్ప సాధారణ సెలవులు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైనటువంటి రాపిడ్ టెస్ట్ కిట్లు అన్ని అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.

జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల మంజూరు పూర్తి అయినప్పటికీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు రాష్ట్రస్థాయిలో పెండింగ్లో ఉన్నాయని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లారు.

జిల్లా వ్యాప్తంగా 13,844 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 7747 ఇండ్లు గ్రౌండ్ పూర్తి పూర్తి చేసుకున్నామని, మిగిలిన వాటిని కూడా గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టామన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు జమ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రిజర్వాయర్లు నీటి నిల్వలు అనుకూలంగా ఉన్నాయని, ఈసారి సీజన్లో రెండున్నర లక్ష ఎకరాలకు సాగునీరు విడుదల చేయడానికి అవకాశం ఉందన్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో అవసరమైన ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచినట్టు వివరించారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో 70.65 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటికే 35 లక్షల మొక్కలను నాటినట్లు తెలియజేశారు. ఈత చెట్లు 1.35 లక్షలు, తాటి చెట్లు26 వేలు కాగా ఇప్పటికే 41 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు ఆగస్టు 15 నాటికి వనమహోత్సవ లక్షణాలను పూర్తి చేస్తామని తెలియజేశారు.

జిల్లావ్యాప్తంగా 2192 పాఠశాలలో గుడ్ల సరఫరా కోసం ఈనెల 28న పేపర్ నోటిఫికేషన్ ఇస్తామని ఆగస్టు 6న టెండర్లను ఓపెన్ చేస్తామని టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు,హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్,వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి,వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రవికుమార్,ఈ ఈ అర్జున్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్‌కు ధీటుగా ఇల్లెందు ప్రైవేటు స్కూల్స్‌లో నాణ్యమైన విద్య



**(1 వ పేజీ తరువాయి)** ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా జిల్లా నాయకులు సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ నామా సుధాకర్, మాంటిస్సోరి హైస్కూల్ డాక్టర్ టి. సుధాకర్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్స్ యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ (ఆర్కే), ప్రియదర్శిని హైస్కూల్ కరస్పాండెంట్ వి.మహేందర్, మాస్టర్ మైండ్ హైస్కూల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాం చందర్, ఎం ఆర్ జి నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ ఒంగూరి శ్రీను, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ, కొమరారం గ్రీన్ హుడ్ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్, జవహర్ హైస్కూల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరుని సేవలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి దంపతులు





**ఎర్రుపాలెం, నవభూమి, జులై 26 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారు అమ్మవార్లు శనివారం ముత్యాల కవచ అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పంచామృతాలతో సర్వాంగాభిషేకం ఘనంగా నిర్వహించారు.స్వామివారి ఆలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీని వాసరెడ్డి దంపతులు శనివారం దర్శించు కున్నారు.వారికి ఆలయ సంప్రదాయం ప్రకారంఆలయసిబ్బంది స్వాగతం పలికారు. అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములను,స్వామి వారి శేష వస్త్రములను అందజేసి ఆశీర్వ చనం చేశారు.స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చ కులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో కంకణాలధారణ నిర్వహించారు. మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణ మును అంగరంగవైభవంగా నిర్వహించా రు.భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు. ఆలయానికివచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నె ఉషా శారద,ఆర్ఐ రవి కుమార్,గిర్ధవర్ జగదీష్,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,ముఖ్య అర్చకులు వెంకట రమణ, రాజీవ్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘు రామకృష్ణ శాస్త్రి,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.